

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**ప్రజాశక్తి - కడప**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సభాభవన్‌లో సోమవారం నిర్వహించనున్నామని డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీ పంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునని తెలిపారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవ లను వినియోగించుకోవాలని డిఆర్ఒ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబం ధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# చిరు వ్యాపారులకు చేయూత ఏదీ?

**- గత ప్రభుత్వంలో వడ్డీ లేని రుణాలు**
**- మాట మరిచిన కూటమి సర్కారు**
**- వీధి వ్యాపారుల సమస్యలు పట్టని వైనం**

**ప్రజాశక్తి- పులివెందుల టౌన్**

చిరు వ్యాపారులు ఎండనక, వాననక రోజంతా కష్టపడితేనే కానీ కుటుంబ పోషణ సాధ్యం కాదు. చాలామందికి ఏరోజుకారోజు కష్టించి పని చేస్తేనే పొట్ట నిండుతుంది. కుటుంబ సభ్యులను పోషించుకోవాలంటే రోడ్లపై దుమ్ము, ధూళితోనే సహవాసం చేయాలి. ఈ నేపథ్యంలో వీధి వ్యాపారులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత వైసిపి ప్రభుత్వం ఆ పని కొంతమేర చేసింది. చిరు, వీధి వ్యాపారులను గుర్తించి జగనన్న తోడు పథకం అమలు చేసింది. దీని ద్వారా వ్యాపార అవసరాల కోసం ఏడాదికి రూ.10 వేల చొప్పున వడ్డీ లేని రుణాలు ఇచ్చి సాయం చేసింది. మొత్తం వీధి వ్యాపారుల్లో కొంతమేర మందికి మాత్రమే ఈ భరోసా లభించింది. గత ప్రభుత్వ హయాంలో కోవిడ్ కారణంగా చిరు, వీధివ్యాపారుల ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారింది. దీంతో రెక్కాడితే గానీ డొక్కాడని వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని ప్రవేశపెట్టింది. తోపుడు బళ్లు, రోడ్ల పక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారుల్ని ఆదుకోవడం కోసం వడ్డీ లేకుండా రూ.10 వేల రుణం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన తరువాత ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు.

**ప్రస్తుతం భరోసా కరువు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరు , వీధి వ్యాపారులకు పూర్తిగా భరోసా కరువయ్యిం ది. తమ ఉపాధి కోసం ఫైనాన్స్ వ్యక్తుల వద్ద అప్పులు తీసుకొచ్చి చాలామంది వ్యాపారాలు చేసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. అనేకమంది తోపుడు బండ్లలో కూరగాయలు, పండ్ల వ్యాపారాలు సాగించే వారు, బస్టాండ్ల వద్ద పరుగులు పెడుతూ వివిధ రకాల తిను బండారాలు అమ్మకాలు సాగించే వారు, పట్టణ, మండల కేంద్రాలు, గ్రామాల్లో వివిధ వ్యాపారాలు సాగించే - వారంతా ప్రస్తుతం ఎటువంటి ప్రభుత్వ ఆసరా లేకుండా జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన విధంగా తమకు అండగా నిలిచి ఆదుకునేందుకు ఏదైనా పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలని పలువురు చిరు వ్యాపారులు కోరుతున్నారు.

**ప్రభుత్వం సహకారం అందించాలి**

వీధి వ్యాపారులు ఎటువంటి ప్రభుత్వ సహకారం లేకుండా



స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరిపైనే పలు ప్రాంతాల్లో పోలీసులు తమ ప్రతాపాన్ని చూపుతుంటారు. దీంతో వారు ఉపాధిని నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి. గత ప్రభుత్వంలో అరకొర మందికి మాత్రమే ఇచ్చారు. కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో వీధి క్యూపారులను గుర్తించి ఆదుకోవాలి.

**- మనోహర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, కడప**

**రోజంతా కష్టపడితేనే కుటుంబ పోషణ**

ఎండనక, వాననక రోజంతా కష్టపడి వ్యాపారం చేస్తేనే ఆరోజు తాము కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మాలాంటి వీధి వ్యాపారులకు ఏదైనా సహాయం చేస్తే బాగుంటుంది. గత ప్రభుత్వంలో వడ్డీ లేని రుణం ఇచ్చారు. కూటమి ప్రభుత్వం కూడా మా కోసం ఆలోచించాలి. ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలి.

# కొనసాగుతున్న ఇంటర్ జోనల్ మ్యాచ్‌లు

**ప్రజాశక్తి - కడప**

ఎసిఎ అండర్ -14 ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఆదివారం వైఎస్ రాజారెడ్డి స్టేడియంలో రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్, సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టు 90.0 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 300 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ జట్టులోని చరణ్ తేజ 70, యాసీన్ సిద్దిక్ 53 పరుగులు చేశారు. రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టులోని చరణ్ 3, నందన్ కృష్ణ సాయి 4 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ నార్త్ జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 5.0 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 12 పరుగులు చేసింది.

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్, నార్త్ జోన్ విన్నర్స్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 67.0 ఓవర్లలో 179 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని చరణ్ 53, కుశల్ 27 పరుగులు చేశారు. నార్త్ జోన్ విన్నర్స్ జట్టులోని చాణిక్య సాయి అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. షణ్ముఖ గణేష్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన నార్త్ జోన్ విన్నర్స్ జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 23.0 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 30 పరుగులు చేసింది. రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టులోని ఉనాయిస్ రెండు,



తలపడుతున్న రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్, సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్లు

లోకేష్ రెడ్డి మూడు వికెట్లు తీసుకున్నాడు.

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్, సౌత్ జోన్ విన్నర్స్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ఃకు దిగిన సౌత్ జోన్ విన్నర్స్ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 90 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. ఆ జట్టులోని లిఖిత్ ఇరగం రెడ్డి 96, ప్రణవ్ గోవర్ధన్ 65 పరుగులు చేశారు. రెస్ట్ ఆఫ్ సౌత్ జట్టులోని తాహిర్ 2, సమీర్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 10.0 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 39 పరుగులు చేసింది.




సమావేశంలో సిపిఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ నాయకులు

## సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి -కడప అర్బన్**

సెయిల్ ఆధ్వర్యంలోనే కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని సిపిఐ (ఎంఎల్) నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జెడ్‌పి సమావేశ మందిరంలో 9వ రాష్ట్ర మహాసభలు ముగింపు సభ నిర్వహించారు. ఈ సభలో 39 మందితో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా బంగారు రావుతో పాటు నాగమణి, అరుణ, హరినాథ్, రాందేవ్, ఈశ్వర్, బందెల ఓబయ్య, విశ్వనాథ్, నాగరాజు, గౌతమీప్రియ, లోకం భాస్కర్, అప్పలరాజు, సన్యాసిరావు, నాగేశ్వరరావు, చెన్నయ్య తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, మహిళా సంరక్షణ బిల్లు తీసుకురావాలని, హంద్రీనీవా, గాలేరు నగిరి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని, 2014 విభజన చట్టం అమలు చేయాలని, ఎన్నికల హామీలు అమలు చేయాలని తీర్మాణించారు. మహాసభల్లో 19 జిల్లాల నుంచి 350 మంది ప్రతినిధులతోపాటు ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు స్వదేశీ భట్టాచార్య, పొలిట్ బ్యూరో సభ్యులు శంకర్, కేంద్ర కమిటీ సభ్యులు నాగమణి, కార్యదర్శులు హరినాథ్, అరుణ, నాగమణి, చెన్నయ్య, లోకం భాస్కర్, జిల్లా అధ్యక్షులు బందుల ఓబయ్య పాల్గొన్నారు.

## సేవే మార్గంగా కొత్త ప్రయాణానికి ఆరంభం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

నర్సింగ్ అంటే ఉద్యోగం కాదని సేవగా భావించి, ప్రతి రోగిని ఒక కుటుంబంలాగాభావించి ముందడుగు వేయాలని కడప ఆర్‌డిఒ జాన్ఇర్విన్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సోనియా, విజయ నర్సింగ్ కళాశాలల విద్యార్థుల వీడ్కోలు సమావేశం చైర్మన్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌డిఒఒ మాట్లాడుతూ రోగుల ముఖాల్లో చిరునవ్వులు, వారి కుటుంబాల్లో మార్పులు వచ్చేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉంటుందన్నారు. ప్రముఖ సంఘ సేవకుడు రాజారత్నం ఇజాక్ మాట్లాడుతూ పవిత్రమైన వృత్తిలోకి అడుగుపెడుతున్న శుభవేళ మీలో మానవత్వం మరింత మెరుగ్గా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ శివ నాయక్, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు సీఎం రెడ్డి గొర్ల, అంబేద్కర్ నేషనల్ విజన్ ట్రస్ట్ చైర్మన్ లోకేష్, ప్రిన్సిపల్ మేరీ శివప్రసాద్, బంజారా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్ రాథోడ్, ఉపాధ్యాయులు నరసింహ బాబు, పెట్లు నరసింహులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి

**ప్రజాశక్తి - కడప :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8న ఉదయం 10. గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారమూ నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661కు ఫోన్ చేసి తమ విద్యుత్ సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

## డాక్టర్ కౌసర్‌కు ప్రథమ బహుమతి

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** నంద్యాలలోని శాంతి రామ్ మెడికల్ కళాశాల డెర్మటాలజీ విభాగానికి చెందిన జూనియర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.ఎస్.ఆర్. కౌసర్‌కు రాష్ట్రస్థాయి సెమినార్‌లో ప్రథమ బహుమతి సాధించారు. ఆదివారం తిరుపతి ట్విన్స్ ప్రాంగణంలో డెర్మటాలజీ విభాగానికి సంబంధించి రెండు రోజుల రాష్ట్ర స్థాయి సెమినార్‌కు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల జూనియర్ రెసిడెన్ట్‌లు హాజరయ్యారు. డాక్టర్ మాధవి లత పర్యవేక్షణలో డాక్టర్ కౌసర్ ఉత్తమ అవార్డుతో పాటు నగదు బహుమతి సాధించారు. తోటి విద్యార్థులు డాక్టర్ కౌసర్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** ఆంధ్రప్రదేశ్ బధిరుల ఉద్యోగుల సంఘం, వైఎస్ఆర్ కడప జిల్లా నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం వైఎస్ఆర్ కడప జిల్లా డాక్టర్ వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎన్‌జిఒ నాయకులు హాజరయ్యారు. 2025-2028 సంవత్సరానికి గాను ఆఫీసు బేరర్ల ఎన్నికలు నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అధ్యక్షులుగా ఎం. శివ నాగ సంతోష్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.కొండయ్య రాజు, ఉపాధ్యక్షులుగా పి.రాజశేఖర్ నాయుడు, ప్రధాన కార్యదర్శిగా డి.నరేంద్ర రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా టి. భూప్రకాష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా డి.జైహింద్ రెడ్డి, కోశాధికారిగా ఎస్.మహేష్, మహిళా కార్యదర్శిగా ఎ.రెడ్డమ్మ, ఈ.సి. మెంబర్లుగా ఎస్.షబానా, కె.వి.సుబ్బారెడ్డి, ఎస్.గయాసుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో ఎన్‌జిఒ అధ్యక్షులు బి.శ్రీనివాసులు, ఎన్నికల పరిశీలకులు పి. నిత్య పూజయ్య, ఎ. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

**ప్రజాశక్తి కడప అర్బన్ :** ప్రతి మహిళా ఆర్థికంగా బలోపేతం అయితేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇలాంటి ఉచిత శిక్షణలను సద్వినియోగం చేసుకుని అన్ని విధాల అభివృద్ధి చెందాలని కీ.శే. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి, పులివెందుల మాజీ ఎమ్మెల్యే వై.ఎస్. విజయమ్మ అన్నారు. ఆదివారం రిమ్స్ సమీపంలోని పుట్లంపల్లిలో వై.ఎస్ జార్జిరెడ్డి 26 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందిరా మహిళా మండల అధ్యక్షురాలు వై.ఎస్. భారతమ్మ ఆధ్వర్యంలో వికలాంగుల అంధులకు దుస్తులు పంపిణీ చేశారు. మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ బ్యూటీ పార్లర్ శిక్షణలను ప్రారంభించారు.

# గ్రీనరీ పెంపునకు పెద్దపీట

**33 లక్షల మొక్కలు పంపిణీ చేస్తాం**
**జిల్లా ఫారెస్ట్ అధికారి ఎం.శివకుమార్**

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

గ్రీనరీని పెంచడానికి పెద్దపీట వేశాం. రాష్ట్రప్రభుత్వం 2047 నాటికి 50 శాతం పెంచాలని నిర్దేశించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా పర్యావరణ దినోత్సవం, వన మహోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు మొక్కల పెంపకాన్ని ఉద్యమస్ఫూర్తితో చేపట్టాం. మొక్కలు నాటిన ప్రాంతాల అక్షాంశాలు, రేఖాంశాలను తీసుకుని వెరీలైఫ్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నాం. డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ కమిటీ చైర్మన్, కలె క్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఒలు, మున్సిపాలిటీలు, డ్వామా, హార్టీ కల్చర్, డిఆర్‌డిఎ డిపార్టుమెంట్ల సహకారంతో ముందుకెళు న్నామని పేర్కొంటున్న జిల్లా సోషల్ ఫారెస్ట్ అధికారి యం.శివ కుమార్‌తో ముఖాముఖి..



ముఖా ముఖి..

**ప్లాంటేషన్ వివరాలు తెలపండి?**

2025-26 సంవత్సరంలో 33 లక్షల మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా నిర్దేశించుకుని ముందుకెళ్లాం. మొక్కల పంపిణీ చేయడంపై దృష్టి సారించాం. 2026-27 ఆర్థిక సంవత్సరంలో 66 లక్షల మేర ప్లాంటేషన్ చేయాలని లక్ష్యంగా నిర్ణయించడమైంది.

**ప్లాంటేషన్ పనులకు నిధుల లభ్యత ఎలా ఉంది?**

ప్లాంటేషన్ పనులకు నరేగా, కంపా స్కీముల నిధుల సహాయంతో చేస్తున్నాం. ఈఏడాది ఆగష్టు నుంచి 83 లక్షల మేరకు ఉపాధి హామీ (నరేగా) నిధులు విడుదల కావడం లేదు. ఇందులో మెటీరియల్ నిధులు రూ.75 లక్షలు, కూలీలకు వేజెస్ రూపంలో రూ. ఎనిమిది లక్షలు విడుదల కావాల్సి ఉంది. నిధుల విడుదల ఆలస్యం కావడంతో కూలీల నుంచి అభ్యర్థనల వెల్లువ కొనసాగు తోంది.

**గ్రీనరీ పెంపు లక్ష్యం ఎంత?**

రాష్ట్రప్రభుత్వం 2047 నాటికి 50 శాతం మేర గ్రీనరీని పెంచాలని లక్ష్యంగా నిర్ణయించింది. ప్రస్తుత 37 శాతం గ్రీనరీని 50 శాతానికి పెంచడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పనలో నిమగ్నం కావడమైంది.

**నర్సరీల వివరాలు తెలపండి?**

జిల్లాలోని కడప నగర శివారులోని బుగ్గ డ్యామ్‌లో 2.05 లక్షలు, మద్దిమడుగులో 2.50 లక్షలు, కమలాపురంలో 1.24 లక్షలు, ప్రొద్దుటూరులో 4.74 లక్షలు, మైదుకూరు, వేంపల్లిలో 4.15 లక్షలు, జమ్మలమడుగు 2.74 లక్షలు, మిగి లినవి కొండూరు, మైదుకూరు నర్సరీల్లో సాగులో ఉన్నాయి.

**మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలేమిటి?**

జిల్లా అటవీశాఖ పరిధిలోని మొక్కల అక్షాంశాలు, రేఖాంశాల వివరాలను వెరీలైఫ్ పోర్టల్‌లో నమోదు చేస్తాం. వర్షాకాలంలో నాటిన మొక్కల సంరక్షణను సిబ్బంది సహకారంతో పరిరక్షించే ప్రయత్నం చేయడం జరుగుతోంది. దీనికితోడు వెబ్ పోర్టల్ మొక్కల అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా మొక్కల సంక్షరణకు మెరుగైన అవకాశాలు ఉంటాయని గ్రహించాలి.

**గ్రీనరీలో ఇతర శాఖల సహకారం ఎలా ఉంది?**

గ్రీనరీ శాతం పెంపుదల అంశంలో డ్వామా, డిఆర్‌డిఎ, హార్టీ కల్చర్, మున్సిపాలిటీలు విభాగాలను కలుపుకుని వెళ్లాం. సహచర డిపార్టుమెంట్ల ప్రణాళికల ఆధారంగా ఏడాదిపాటూ ప్లాంటేషన్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది.

**మొక్కల పంపిణీ గురించి తెలపండి?**

జిల్లాలో ప్రభుత్వరంగ సంస్థలైన పాఠశాలలు, కళాశాలలకు ఉచితంగా పంపిణీ చేస్తాం. కేంద్రప్రభుత్వ పథకమైన ఏక్‌ఫెయిడ్, కంఫా, యుఎల్, విల్డ్‌లైఫ్, ఎన్‌ఆర్‌ఇజిఎస్, 09 మిక్స్‌డ్ ప్లాంటేషన్, ఆన్యువల్ ప్లాంటేషన్ పథకాల్లో భాగంగా ఉచితంగా మొక్కలను పంపిణీ చేయడం జరుగుతోంది. గ్రీనరీ పెంపకంలో భాగంగా టెర్రి టోరియల్ ఫారెస్ట్ డిపార్టుమెంట్ సైతం మొక్కలను నాటడానికి చర్యలు తీసుకుంటోంది.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై విస్తృత దాడులు

**ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్**

**ప్రజాశక్తి - కడప అర్బన్**

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. జిల్లాలో నవంబర్‌లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ జరిపిన దాడుల వివరాలను ఆదివారం ఆయన మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా గంజాయి విక్రయాలపై విస్తృత దాడులు నిర్వహించి 23.5 కిలోల గంజాయి, 1620 మత్తు కలిగించే మాత్రలు స్వాధీనం చేసుకుని 9 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కడప నగరంతో పాటు జిల్లాలోని అన్ని పట్టణాల్లోని పాడుబడ్డ భవనాలు, బహిరంగ ప్రదేశాలు, ఇతర గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించేందుకు అవకాశం ఉన్న 180 ప్రదేశాలను గుర్తించి అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా ఈగల్, నార్కోటిక్ కంట్రోల్ సెల్, పోలీసు అధికారులు సంయుక్తంగా నిఘా ఉంచుతూ దాడులు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్స్, కళాశాలలో 11 విద్యా సంస్థల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామని చెప్పారు. నిఘా..నియంత్రణ అనే లక్ష్యంతో చర్యలు చేపట్టామని ఎక్కడైనా మాదక ద్రవ్యాలు లేదా గంజాయి గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా



మాట్లాడుతున్న ఎస్‌పి విశ్వనాథ్

ఇస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న 8 మందిని అరెస్ట్ చేసి రూ.16,84,000 స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. జూదమాడుతున్న మొత్తం 222 మందిని అరెస్టు చేసి రూ.5,93,150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మట్కా నిర్వాహకులపై దాడులు చేసి మొత్తం 19 మందిని అరెస్టు చేసి రూ. 64,520 నగదును, కోడిపందేలు ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి రూ. 6,500 నగదు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. జిల్లాలోని 5 పోలీస్ సబ్ డివిజన్లలో 580 మందికి కౌన్సెలింగ్ నిర్వహించామని వెల్లడించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన 81 మందిపై కేసులు నమోదు చేసి రూ.93,585 జరిమానా విధించామని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మర దాడులు నిర్వహించి 354 మందిపై కేసులు నమోదు చేశామని, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 149 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. . జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు గుర్తిస్తే ప్రజలు వెంటనే డయల్ 112 కు సమాచారమివ్వాలని ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## వక్తృత్వపోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సిపి బ్రౌన్‌భాషా పరిశోధన కేంద్రం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 142వ వర్ధంతిని పురస్కరించుకుని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ పి.పద్మ, సంచాలకులు ఆచార్య జి.పార్వతి ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 12 వరకు బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండవరోజు ఆదివారం 9, 10 తరగతుల విద్యార్థులకు సి.పి.బ్రౌన్ జీవితం - సాహిత్యం'పై వక్తృత్వ పోటీని నిర్వహించారు.. విశ్రాంత తెలుగు అధ్యాపకులు కందిమళ్ళ రాజారెడ్డి, ఎస్.సుబ్బరాయుడు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో బాలవికాస్, మారుతి సి.జి.ఆర్. పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బ్రౌన్ గ్రంథా లయ సిబ్బంది పాల్గొన్నారు. 8న ఉదయం 9 గంటలకు 3, 4, 5 తరగతుల విద్యార్థులకు 'నచ్చిన చిత్రం' గురించి 'చిత్రలేఖన పోటీ' నిర్వహిస్తారు.



వక్తృత్వ పోటీలో విద్యార్థిని

## రేపు వికలాంగుల దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** వికలాంగుల హక్కుల సమితి ఆధ్వర్యంలో ఈనెల 9న ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం శిల్పారామం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి వికలాంగుల వయవృద్ధుల చైర్మన్ నారాయణస్వామి, గోనుగుంట్ల కోటేశ్వరరావు, సింగారెడ్డి రామచంద్రారెడ్డి హాజరవుతారని చెప్పారు. వికలాంగులకు దుప్పట్లు పంపిణీ అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు డి.మాతయ్య, మహిళ అధ్యక్షులు ఎల్. లలిత, జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నగర అధ్యక్షుడు ప్రసాద్, జిల్లా నాయకుడు ఓబయ్య, ప్రేమలత, సంధ్య, సుజాత పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**ప్రజాశక్తి-ఒంటిమిట్ట** :ఒంటిమిట్టను కడప జిల్లాలోనే కొనసాగించాలని జెఎసి ఆధ్వర్యంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు ఆదివారం రెండో రోజుకూ చేరుకున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో ఉద్యమం రోజు రోజుకూ ఉధృత రూపం దాల్చుతోంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి దీక్షలో పాల్గొంటున్న వారికి సంఘీభావం తెలియజేశారు. రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో కట్టా యానాదయ్య, చల్లా రోశయ్య, కట్ట చలపతి, నంద్యాల వెంకటేష్, అవసాని రమణయ్య, చినబాబు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉదయం నుంచే దీక్షా ప్రాంగణంలో కూర్చుని మౌనంగా నిరసన కొనసాగించారు. శిబిరాన్ని అడ్వకేట్ రామదాసు, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, గెడ్డం నాగేశ్వర్ రెడ్డి, అలాగే సిద్ధవటం మండలం నుంచి పుత్త రామచంద్రయ్య, చంద్రలు సందర్శించి దీక్షలో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటిమిట్టకు కడప జిల్లాతో చారిత్రక, సాంస్కృతిక, పరిపాలనా పరమైన బలమైన అనుబంధం ఉందని చెప్పారు.



వేమన పద్య పోటీలు నిర్వహిస్తున్న రెడ్డి సేవా సమితి నాయకులు

## వేమన కీర్తి విశ్వవ్యాప్తం

**ప్రజాశక్తి-కడప అర్బన్**

ఆనాటి ప్రజల్లో సమతను, మమతను పెంచాలని విశ్వసందేశ విహారియై తనదైన శైలిలో బోధ చేసిన వేమన విశ్వవ్యాప్తమైన కీర్తిని సంపాదించుకున్నారని లెక్కల కొండారెడ్డి అన్నారు. జనవరిలో నిర్వహించబోయే వేమన జయంతి సందర్భంగా కడప రెడ్డి సేవా సమితి వారు ఆదివారం సేవాసమితి ప్రాంగణంలో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వేమన పద్య పఠన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యేలా వేమన పద్యాలను సరళ మనోజ్ఞంగా చెప్పారన్నారు. వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండే ఉపమానాలే ఆయన పద్యాల్లో ఉపయోగించారన్నారు. అధ్యక్షులు కుప్పిరెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ వేమన పద్యాలు నిత్య నూతనలై వెలుగొందుతున్నాయని, కులమత వర్గ రహితంగా అందరినీ ఆకర్షిస్తున్నాయన్నారు. కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరమూ వేమన జయంతి సందర్భంగా వేమన పద్య పోటీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో ఉన్నత భావాలను నింపుతున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి 150 మందికి పైగా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా వీరిలో 32 మందిని ఎంపిక చేశారు. ఈనెల 21న జరిగే పోటీలల్లో వీరిలో ముగ్గురుని మాత్రమే విజేతలుగా ప్రకటించి ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ. 10వేలు, రూ. 8వేలు, రూ.6వేలు అందజేస్తారని చెప్పారు. మరో ఐదుగురిని ప్రోత్సాహిస్తూ రూ.2వేలు చొప్పున అందజేస్తారని పేర్కొన్నారు. పోటీలను డాక్టర్ తవ్వా వెంకటయ్య, శివన్నారాయణ రెడ్డి, విశ్వనాథరెడ్డి, మాచిరాజు రమణయ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## వల్లూరు ఎస్ఐగా రేనాటి శివ నాగిరెడ్డి

**ప్రజాశక్తి- వల్లూరు :** వల్లూరు ఎస్ఐగా రెనాటి శివనాగిరెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో విధులు నిర్వహించిన ఎస్ఐ పెద్ద ఓబన్న కడప స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ కావడంతో తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న శివనాగిరెడ్డి వల్లూరు ఎస్ఐగా బాధితులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు అక్రమ మద్యం ,జూదం వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని చెప్పారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

**వన్ టౌన్ ఎస్ఐగా ప్రదీప్ కుమార్**

**కడప అర్బన్ :** కడప వన్ టౌన్ నూతన ఎస్ఐగా ప్రదీప్ కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రతాప్ రెడ్డి బదిలీ కావడంతో నూతన ఎస్ఐగా ప్రదీప్ కుమార్ నియమితులయ్యారు.


చెక్కులను అందజేస్తున్న రామమునిరెడ్డి, నాయకులు

## సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఆర్థిక భరోసా

**ప్రజాశక్తి - వేంపల్లె**

వైద్య చికిత్సలు చేసుకున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరా ఆర్థిక భరోసా అని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంపల్లె మండలంలో చెందిన పలువురు ఆరోగ్య నిమిత్తం ఆపరేషన్లు చేసుకోవడంతో కూటమి ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. రూ.10లక్షల 30 వేలు చెక్కులను బాధితులకు అందజేసినట్లు వివరించారు. ఆరోగ్యం కోసం ఆసుపత్రుల్లో డబ్బులు ఖర్చు పెట్టిన నిరు పేదలు సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సిఎం ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో ఆర్థికసాయం చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా పేద ప్రజలకు అండగా ఉండేందుకు సిఎం సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో వేంపల్లె పట్టణ అధ్యక్షులు నామా వేమకుమార్, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, క్లస్టర్ ఇన్ఛార్జి మహమ్మద్, మండల ప్రధానకార్యదర్శి బాలక్రిష్ణ, బిసి నాయకులు చక్కా రమేష్, జబిబుల్లా, ఫయాజ్, యాసిన్, మాబు షరీఫ్, భాస్కర్, అంజి పాల్గొన్నారు.


రత్నమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రులు, నాయకులు

## ఎంపీ రమేష్‌కు పలువురి పరామర్శ

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

మండలంలోని పొట్లదుర్తి గ్రామంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడును ఆదివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఆయన మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో చింతకుంట రత్నమ్మ ఫొటోకు కేంద్ర మంత్రులు కమలేష్ పాశ్వాన్, పరమేష్ వర్మ ఘన నివాళులర్పించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 13 మంది శ్రీకాంత్ షిండే, రాహుల్ కశ్వాన్, భోలా సింగ్, నిషికాంత్ దుబే, సంజయ్ జైస్వాల్, నీరజ్ శేఖర్, మహేష్ యాదవ్, అనుకాంత్ దుబే, సతీష్ గౌతమ్, సుప్రియా సూలేలు, మాజీ ఎంపీ సంజీవ్ బాల్య, పుత్త లక్ష్మిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మేక ప్రతాపరావు, లింగారెడ్డి సీఎం రమేష్ నాయుడు, ఆయన సోదరుడు సీఎం సురేష్ నాయుడు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పి, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు, ఆర్డిఓ సాయిశ్రీ, తహశీల్దార్ శోభన్‌బాబు, ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి, సీఐ శివశంకర్, ఎస్ఐలు నాగ మురళి, లక్ష్మీనారాయణ పలువురు సిఐలు, ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నారని తెలియడంతో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. అనివార్య కారణాల వల్ల ఆయన పర్యటన రద్దయింది.


రెడ్డయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీటెక్ రవి

## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

**ప్రజాశక్తి - చక్రాయపేట**

కష్టకాలంలో కార్యకర్తలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిటెక్ రవి అన్నారు. చక్రాయపేట పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దర్గా రెడ్డయ్య గత నెల 13న మృతి చెందడంతో ఆదివారం ఆయన కుటుంబాన్ని బిటెక్ రవి పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని రెడ్డయ్య కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. మారేళ్ళమడక పంచాయతీ కొండవాండ్లపల్లె గ్రామంలో పట్టే అశోక్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడంతో ఆయన ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. పరామర్శించి అధైర్య పడకుండా, త్వరలోనే కోలుకొని పార్టీకి సేవలు అందించాలని కోరారు. చెరుకుంపల్లె గ్రామంలో చంద్రమౌళి నాయుడు త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్ర , రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బాషా, ఉప్పలకుంట చెరువు ప్రెసిడెంట్ దిద్దికుంట రమణారెడ్డి, గండి దేవస్థానం మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, కార్యకర్తలు కర్నాటి గంగిరెడ్డి, బొజ్జ రాజారెడ్డి, మావిరెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుడికి భూపేష్ పరామర్శ

**ప్రజాశక్తి - జమ్మలమడుగు**

జమ్మలమడుగు మున్సిపాలిటీకి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు నరసింహులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై సిఎస్ఐ కాంబెల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని భూపేష్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, బిర్రు సంతోష్ ఉన్నారు. తరువాత మైలవరం మండల పరిధిలోని ఎం.కంబాలదిన్నెలో మారెమ్మ తల్లిని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి ఉన్నారు. అనంతరం కన్నెలూరు గ్రామానికి చెందిన దంపేట్ల శివకుమార్ ఏర్పాటు చేసిన విందుకు హాజరయ్యారు.


ఎమ్మార్పీఎస్ నాయకుడిని పరామర్శిస్తున్న భూపేష్

# వరి పంట నూర్పిడి ప్రారంభం

### డిసిఎంఎస్ ద్వారా పుట్టి రూ.14,300తో కొనుగోలు-మండలవ్యాప్తంగా 15వేల ఎకరాల్లో వరిసాగు


సీతారామపురం వద్ద యంత్రంతో నూర్పిడి చేస్తున్న వరి పంట(ఇన్‌సెట్‌లో) వరి ధాన్యం

**ప్రజాశక్తి - చాపాడు**

చాపడు మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి పంట నూర్పిడి పనులు ప్రారంభమయ్యాయి. సీతారామపురం, చాపాడు, చియ్యపాడు, కుచ్చుపాప, అయ్యవారిపల్లి, రామదాసుపురం, అల్లాడుపల్లె గ్రామాల్లో ఈ ఏడాది ఆగస్టు మెదటి వారంలో వరి పంటను రైతులు సాగుచేశారు. ప్రస్తుతం పంట పూర్తి కావడంతో వరి కోత మిషన్ ల ద్వారా నూర్పిడి పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం ఎకరాకు 32 బస్తాల వరకు దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. 8 బస్తాల (పుట్టి) ధర రూ.12వేలలోపు పలుకుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో డిసిఎంఎస్ తరపున పుట్టి రూ.14,300తో కొనుగోలు చేపడుతున్నారు. మండల వ్యాప్తంగా 15 వేల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం వరి పంట నూర్పిడి పనులు జరుగుతున్నాయి. కేసీ కెనాల్ పరిధిలో ఈ ఏడాది వరి పంటను అధికంగా సాగైంది. బోర్లు, బావుల ద్వారా కొంత మంది రైతులు జులై చివరిలో వరి సాగు చేశారు. ముందు సాగైన వరి పంట నూర్పిడి పనులు ప్రారంభమయ్యాయి. వరుస తుపానులో వరి పంట నేల కొరిగింది. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది రైతులు పంట పొలాల్లో అమ్మకాలు చేపడుతున్నారు. ఈ ఏడాది వరి పంటకు ధరలు గతంలో కంటే తగ్గాయని రైతులు పేర్కొంటున్నారు. నీటి వసతి ఉన్న రైతులు మళ్లీ వరి పంట సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొంత మంది ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. అధికారులు మాత్రం రెండవ దఫా వరి సాగుకు నీరు సరఫరా చేయలేమని ప్రకటించారు.

## ఇండిగో సంక్షోభం వైఫల్యానికి నిదర్శనం : పిసిసి

**ప్రజాశక్తి - వేంపల్లె**


విలేకరులతో మాట్లాడుతున్న తులసిరెడ్డి

దేశంలో రూపాయి పతనం, ఇండిగో సంక్షోభం, ఢిల్లీ కాలుష్యం కావడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఫల్యాలకు మచ్చు తునకలని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. ఆదివారం వేంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పాతాళానికి పడిపోవడం శోచనీయమన్నారు. విదేశాల్లో చదువుకుంటున్న భారత విద్యార్థులపై, వారి తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడుతున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వం రూపాయి పతనాన్ని అరికట్టే దానికి పటిష్టమైన చర్యలు తీసుకోకుండా రోమ్ నగరం తగలబడి పోతుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం దురదృష్టకరమని విమర్శించారు. దేశీయ విమాన సర్వీసులో 70 శాతం ఇండిగో భాగ స్వామ్యం ఉందన్నారు. ఇలాంటి ఇండిగో సంస్థ అయిదు రోజులుగా దాదాపు దేశవ్యాప్తంగా 1000 విమానాలు రద్దు చేసిందన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల దేశ రాజధాని ఢిల్లీ నగరం నివాసయోగ్యం కాకుండా పోయే స్థాయికి మోడీ పాలనలో చేరుకుందన్నారు. ఇండిగో విమాన సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఢిల్లీ నగరాన్ని నివాసయోగ్యంగా ఉండేలా కాలుష్యాన్ని అరికట్టాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ, వినయ్ పాల్గొన్నారు.

## కబ్జాకు యత్నించే వారిపై కేసులు నమోదు చేయాలి



మాట్లాడుతున్న జి.సునీల్‌కుమార్

**ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం**

మండల కేంద్రంలోని వికలాంగులకు చెందిన స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి జి.సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. సుందరయ్య భవన్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మండల కమిటీ సభ్యులు గోవిందస్వామితో కలిసి మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో సర్వే నెంబర్1428లో 15 ఏళ్ల క్రితం వికలాంగులకు పట్టాల మంజూరు చేశారని తెలిపారు. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేనందున కింతమంది బేస్ మట్టాలకే పరిమితం అయ్యారని తెలిపారు. తర్వాత నకిలీ రికార్డులు సృష్టించారని, మరొకరు కోర్టులో వేశారని వీటివల్ల ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదన్నారు. దీన్ని అదనుగా చూసుకుని శని, ఆదివారం కబ్జాదారులు యంత్రాలతో చదువు చేసి ఆక్రమించే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. వికలాంగుల స్థలాలను ఆక్రమించడం అన్యాయమని తెలిపారు. వెంటనే రెవెన్యూ అధికారులు భూకబ్జాదారుల మీద కేసు నమోదు చేయాలని కోరారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు హరి, సుబ్బమ్మ, అజయ్ పాల్గొన్నారు.

## హామీ అమలు చేసి ఆదుకోవాలి

**ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)**



సమావేశమైన రైతులు

ఉల్లి రైతులకు రెండున్నర ఎకరాకు నష్టపరిహారంగా కూటమి ప్రభుత్వం ఇస్తామన్న రూ.50వేలు హామీని అమలు చేసి, ఆదుకోవాలని రైతులు కోరారు. మైదుకూరు పట్టణ పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఆదివారం ఎపి రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎవి రమణ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాలను ఎదుర్కొని దిగుబడి సాధించిన ఉల్లి పంటకు గిట్టుబాటు ధరలేక నష్టపోయిన వారికి రెండున్నర ఎకరాకు రూ.50 వేలు ప్రభుత్వం సహాయం చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి రెండు నెలలు పూర్తయినా అమలు కాలేదన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు కూడా అందజేయకపోవడం చాలా అన్యాయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఉల్లి రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ మేరకు రైతు సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 15న సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఉల్లి రైతులతో నిరసన చేస్తామన్నారు. జిల్లాలోని రైతులు, ప్రజాసంఘాలు అందరూ కలిసి రావాలని ఎవి రమణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సేవా సమితి గౌరవ అధ్యక్షులు సంజీవరాయుడు, రైతులు కూశెట్టి పుల్లయ్య, బిఎల్ రామ్మోహన్, బీసీ వెంకటేష్, చొక్కం వెంకట్‌రెడ్డి, కూశెట్టి కొండయ్య, భూమిరెడ్డి కొండారెడ్డి, భూమిరెడ్డి వెంకట రమణ, కూశెట్టి వెంకటయ్య పాల్గొన్నారు.

## కల్తీ మాంసం విక్రయిస్తేచర్యలు : ఇఒ

**ప్రజాశక్తి - వేంపల్లె**

వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో కల్తీ మాంసం విక్రయిస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మాంసం దుకాణాల యాజమానులు గొర్రెలు, మేకల మాంసం అమ్మకుండా పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీలేని మాంసం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కిలో మాంసం రూ.800 తీసుకుంటూ కూడా కల్తీ మాంసం విక్రయాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ప్రతి ఆదివారం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మాంసం ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు కూడా కటిక దుకాణాల వద్ద కాపలా ఉండడం సంతోషకరమన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది చానుబాషా, అల్లాని, మల్లికార్జున, రాహుల్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహమతుల్లా, గౌస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా గడువు పెంచండి


మాట్లాడుతున్న మస్తాన్‌రెడ్డి

**ప్రజాశక్తి - వేంపల్లె**

రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా గడువు పెంచాలని వైసిపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ముత్తుకూరు మస్తాన్‌రెడ్డి కోరారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా రబీలో బుడ్డశనగ, మినుము, నువ్వులు, జొన్న, వేరుశనగ పంటలు సాగైనట్లు తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా ఈనెల 15లోపు రైతులు ప్రీమియం చెల్లించాలని సంబంధిత అధికారులు తెలిపారని అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో షోయింగ్ పత్రాలివ్వాలని ఉన్నతాధికారులు తమకు ఆదే శాలివ్వలేదని రైతులతో అంటున్నారని తెలిపారు. వారం రోజులు గడువు మాత్రమే ఉందన్నారు. కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకొని ఫసల్ బీమా ప్రీమియం గడువు జనవరి 10 వరకు పెంచాలని ఆయన కోరారు.

## పురోహితుడికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - జమ్మలమడుగు**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన పురోహితుడికి ఆర్థికసాయం అందించామని జమ్మలమడుగు బ్రాహ్మణ సంఘం గౌరవ సలహాదారులు కల్వటాల మురళీధర రావు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ధర్మాపురం పూజారి భరతకుమార్ కుటుంబానికి రూ.50వేలు ఆర్థికసాయం చేశారు. విషయం తెలుసుకున్న ఇంద్ర నాదశ్వర ఆర్ష సేవ ట్రస్టు సభ్యులు సుబ్రహ్మణ్యం, రాజశేఖరం శనివారం సాయంత్రం జమ్మలమడుగుకు చేరుకొని మురళీధర్‌రావు ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తాలూకా బ్రాహ్మణ సంఘ కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి నరసింహం పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన పేర్ల పార్థసారథిరెడ్డి

**ప్రజాశక్తి - వేముల**

విజయవాడలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పలు సమస్యలు, వేముల మండల కేంద్రంలో నూతన క్రిస్టియన్ కాలనీ ఏర్పాటుపై విన్నవించారు. స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్ల తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలి

**జమ్మలమడుగు :** ప్రభుత్వ హాస్పిటల్, కడప జిజిహెచ్‌లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని ఆప్కాస్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ (సిఐటియు అనుబంధం) గౌరవాధ్యక్షులు ఏ.వినయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ మారినప్పుడల్లా కార్మికులకు వేధింపులు, కష్టాలు, సమస్యలు, ఇబ్బందులు పెడు తున్నారన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ద్వారా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరో పించారు. కొత్త ఎంవోయూ ప్రకారం రూ.18,600 ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటికీ ఈ వేతనం ఇవ్వకపోగా గత రెండు నెలలు దాటి మూడు నెలలు అయినా వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇందులో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. నోటీస్ ఇవ్వకుండా మౌఖికంగా రా వద్దని ఆదేశాలు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికుల ఉద్యమానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. వేతనాలు, తొలగింపులు సమస్యలు ఇబ్బందులుపైన సోమవారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామన్నారు. వర్కలను ఇబ్బందులు గురి చేస్తూ, వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న పద్మావతి హాస్పిటలిటీ మేనేజ్మెంట్ సర్వీస్ కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మాజీ మంత్రి డిఎల్ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి 75వ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఆయన అభిమానులు, కార్యకర్తలు, డీఎల్ యువసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు వృద్ధాశ్రమాల్లో అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం మాజీ మంత్రి డిఎల్ నివాసం వద్ద ఆయనతో అభిమానులు కేక్ కట్ చేయించారు. అనంతరం డిఎల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమపై చూపుతున్న ఆదర అభిమానాలను మరువలేనని పేర్కొన్నారు.


పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి డిఎల్


ఎంపీని సన్మానించిన సుంకర రవికుమార్

## వైసిపి బలోపేతానికి కృషి

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

వైసిపి బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని సుంకర రవికుమార్ తెలిపారు. ఆయన వైసిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ విలేకరులతో మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జనరల్ సెక్రెటరీగా నియమించినందుకు రాష్ట్ర వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప పార్లమెంట్ సభ్యుడు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతగా పనిచేసి నమ్మకాన్ని నిలబెడతానని తెలిపారు. అనంతరం ఆదివారం ఎంపీ అవినాష్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సుంకర వెంకటసుబ్బయ్య. బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్ ఉన్నారు.


రఘురామిరెడ్డితో నాయకులు

**ఖాజీపేట :** వైసిపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కష్టపడి పని చేస్తానని సిద్ధాంతిపురం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. వైసిపి రాష్ట్ర ఐటీ విభాగం జాయింట్ సెక్రెటరీగా తనను నియమించడం సంతోషంగా ఉందన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన వైసిపి జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసిపి క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఎస్.రఘురామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రాఘవరెడ్డి, మండల కన్వీనర్ డి.మురళీమోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్రిపురవరం గ్రామానికి చెందిన వినోద్ కుమార్‌రెడ్డిని వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ ఆదేశాలిచ్చింది.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

## కమిటీలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలి

**ప్రజాశక్తి - జమ్మలమడుగు**

వైసిపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ, నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పి.రామసుబ్బరామిరెడ్డి కోరారు. మండల పరిధిలోని గోరిగనూరు గ్రామ పంచాయతీలో ఆదివారం గ్రామ/మండల అనుబంధ, గ్రామ కమిటీల నియామక రచ్చబండ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని కమిటీలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు హృషి కేశవరెడ్డి, గ్రామ నాయకులు భాస్కర్‌రెడ్డి, సురేష్, సుధీర్‌రెడ్డి, విష్ణు, మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, రెండు, నాలుగు పంచాయతీల పరిశీలకులు భరత్‌రెడ్డి, కొత్తగుంట పల్లి శ్రీను పాల్గొన్నారు.

## పిపిపిని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ

**ప్రజాశక్తి - ముద్దనూరు**


సంతకాలు సేకరిస్తున్న శ్రీధర్‌రెడ్డి

రాష్ట్రంలోని వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం మండలంలోని చిన్నదుద్యాల గ్రామంలో వైసిపి మండలశాఖ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి ఆదేశాల మేరకు టిడిపి ప్రభుత్వం మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**ప్రజాశక్తి - ముద్దనూరు**



తాడిపత్రి రహదారిలోని జిసి రంగారెడ్డి మెమోరియల్ ప్రైవేటు లిమిటెడ్ ఐటిఐలో కరస్పాండెంట్ వెంకట భగవత్ రంగారెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బారావు ఆధ్వర్యంలో ఆది వారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రొద్దుటూరులోని హోలి స్టిక్ ఆసుపత్రి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ వర్మ, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ హరీష్ బాబు, జనరల్ మెడిసిన్ నిపు ణులు డాక్టర్ జి.నాగశేఖర్ రెడ్డి, ఎమర్జెన్సీ వైద్య నిపు ణులు డాక్టర్ సుహైల్ అ హ్మద్ రోగులకు వైద్య పరీ క్షలు నిర్వహించారు. అనం తరం ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ముద్దనూరు చుట్టుపక్కల ప్రాంతాల వారు సద్వినియోగం చసుకున్నారని నిర్వా హకులు పేర్కొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ జగదీశ్వర్‌రెడ్డి

**ప్రజాశక్తి - లింగాల**

లింగాల ఎస్ఐగా జగదీశ్వరరెడ్డి ఆదివారం భాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన దువ్వూరులో పని చేస్తూ ఇక్కడికి బదీలిపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ అనిల్‌కుమార్ కొండాపురం మం డలం తాళ్లప్రొద్దు టూరుకు బదిలీ అయ్యారు. భాధ్యతలు చేపట్టిన జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యక లాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

